## సమీకృత గురుకులాల నిర్మాణ స్థల పరిశీలిన

**కొడంగల్,అక్టోబరు 10ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్ శివారులో నిర్మించనున్న సమీకృత గురుకులాల నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం సమీకృత గురుకుల పాఠశాలలు,కళాశాలల నిర్మాణాల భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఆర్అండ్‌బీ అద్వర్యంలో ఈ పనుల పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.ఈ మేరకు గురువారం సమీకృత గురుకులాల నిర్మాణ భూమిపూజ చేసే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌కుమార్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సుమారు రూ.250 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాలలు,కళాశాలల నిర్మాణా పనులు ప్రారంబించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి,డీఈ సురేందర్,తహాశీల్దార్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి : గురునాథ్‌రెడ్డి

**కొడంగల్,అక్టోబరు 10ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు అధ్యాత్మిక,దైవచింతన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి అన్నారు.దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్ధానిక సిటిజన్ క్లబ్ మైదానంలో సనాతన ధర్మపరిరక్షణ సమితి అద్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం అక్కడే నిర్వహించిన లక్కీడిప్ డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అధ్యాత్మిక దైవచింతనతో మనస్సు ప్రశాతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం దైవారాధనకు కేటాయించాలని అన్నారు.ఈ సందర్బంగా సనాతన ధర్మ పరిరక్షణ సమితి అద్యక్షులు కొట్రికె లక్ష్మీనారాయణ గుప్త రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అంతకుముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ గౌరవ అద్యక్షులు మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఉషారాజేందర్, రాధాకృష్ణ,గోపాల్,మాఫీ వెంటయ్య,మహేష్‌చారీ,లోకూర్తి జయతీర్ధాచారీ తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట ఉమ్మడి మండలంలో సద్దుల బతుకమ్మ ఆటల్లో పాల్గొన్న మహిళలు



ఎదులాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగ జరుపుకున్నారు. గురువారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగ జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను చేసి ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి పూజలు చేసి బతుకమ్మ ఆటలు మహిళలు ఆడారు. ఆ తరువాత ఊరేగింపుగా బతుకమ్మలను చెరువు,కుంటల వద్దకు తీసుకవెళ్లి పూజలు చేసి బతుకమ్మ ఆటలు ఆడి గౌరమ్మలను ఇచ్చిపుచ్చుకుని బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి నీటిలోకి వదిలారు.

### నందిగామలో..

**నందిగామ, అక్టోబరు 10 ప్రభాతవార్త** తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను గురువారం నందిగామ మండల కేంద్రం లోని 3వ వార్డులో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మను కాలనీ వాసులు చిన్నపెద్దా వయోతారతమ్యభేదం లేకుండా మహిళలు ఆటపాట బతుకమ్మ పాటలతో పూజలు నిర్వహించి స్థానిక అంబపురం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు భారతమ్మ వసంత లక్ష్మీ సంయుక్త సమీక్షలతో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

### ఎంపీ శేషయ్యనగర్‌లో..

**షాద్‌నగర్, ప్రభాతవార్త, అక్టోబరు 10 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని ఎంపీ శేషయ్య నగర్‌లో ఎంపీ శేషయ్య నాగరత్నమ్మ కమ్యూనిటీ హాల్‌లో పార్టీ మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు పాతూరి వెంకటరావు, గూదె వసంత రావు, పాతూరి సత్యనారాయణ, మలినేని సాంబశివరావు, శ్రీనివాస రావు, సతీష్, విద్యాసాగర్, మరియు మహిళలు మలినేని శివకుమారి, పాతూరి స్వామి, మక్కపాటి స్వాతి, దివ్య, మలినేని శ్రీదేవి, పాతూరి అనురాధ, బండారుపల్లి కృష్ణవేణి, కీళారు కృష్ణవేణి, సుజాత, గూదె రాణి, ప్రావిణ్య, పాతూరి హైమావతి, ఇంద్రా దేవి, పినపాక మంగాదేవి పాల్గొన్నారు.

### ఆమనగల్లు పట్టణంలో..

**ఆమనగల్లు, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాలను చాటుతూ తీరొక్క పూలతో రంగు రంగుల్లో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడిపాడి సందడి చేశారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో పాలకవర్గం సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరిన మహిళలు స్థానిక అత్యంత భక్తిశ్రద్ధల మధ్య బతుకమ్మలను స్థానిక సురసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలోబీజేపీ జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, నాయకులు కండె హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మన్, గోరటి జ్యోతినర్సింహ్మ, బైకని యాదమ్మ శ్రీశైలంయాదవ్, సుండూరి ఝాన్సి చంద్రశేఖర్, చెన్నకేశవులు, దివ్య శ్రీకాంత్‌సింగ్, విక్రమ్‌రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో..

**ఘట్‌కేసర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఘట్‌కేసర్ మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, చిల్కూరి హేమలత, మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, బైరు రమాదేవిగౌడ్, నిరుడి గీత, చిలుగూరి మంగమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యురాళ్లు కందుల సరళ, మాజీ వార్డుసభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చెరువులు, కుంటలు, వాగుల్లో బతుకమ్మలను సాముహికంగా నిమజ్జనం చేశారు.

### షాబాద్‌లో..

**షాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా గురువారం జరుపుకున్నారు. మహిళలు రంగురంగు పువ్వులతో తీరొక్క బతుకమ్మలను పెర్చుకుని పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు. అనంతరం షాబాద్ పహిల్వాన్ చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళలు ఉన్నారు.



నందిగామలో బతుకమ్మ ఆటపాటా



కేశంపేటమండలం కాకునూర్‌లో బతుకమ్మలతో యువతులు భవానిశ్రీ, భార్గవిశ్రీ రేణుక



బతుకమ్మలను నిమజ్జనానికి తరలిస్తున్న కుమారి ఖుషిరెడ్డి, కుమారి తన్విరెడ్డి



బతుకమ్మలతో చిన్నారి హర్షితగుప్తా, తదితరులు




నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

## ముగిసిన బతుకమ్మ పోటీలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 10) :** షాద్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సంస్కార భారతి, నవోదయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు టి.వి. రంగయ్య తెలిపారు. ఈ పోటీలలో మహిళలు ఆకర్షణీయంగా తయారు చేసిన బతుకమ్మలను పోటీలలో ప్రదర్శించారు. మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు టి.వి. రంగయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండగ మన తెలంగాణకు ప్రత్యేకమైన పండగ అని, బతుకమ్మను తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారని, పువ్వులనే అమ్మవారిగా భావించి పూజలు నిర్వహిస్తారని, దీనివల్ల ఈ సీజన్‌లో వచ్చే రోగాల బారినుండి కాపాడుతుందని, అదేవిధంగా సిరి సంపదలను ప్రసాదిస్తుందని మహిళలు భావిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ మద్దూరి వరప్రసాద్, సంస్కార భారతి రాష్ట్ర సంఘటన కార్యదర్శి నిరంజన్, బెజుగం శ్రీనివాస్, వి.నారాయణ, సీనియర్ కళాకారులు కె.రంగనాథం, ప్రవీణ, జవహర్ నవోదయ పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు ఉమారాణి, సీబీఎఫ్‌సి మెంబర్ వి.గంగిరెడ్డి, విద్యావేత్త జి.రంగారెడ్డి, కౌన్సిలర్లు ఈశ్వరరాజు, సుధీర్, సోషల్ వర్కర్ టి. శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర సంస్కార భారతి కార్యదర్శి మాధవాచారి, సోషల్ వర్కర్ కొప్పుల ప్రవీణ్, సి. రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. పోటీలలో మొదటి విజేతగా బాలమణి, ద్వితీయ, తృతీయ విజేతలు అనిత, విజయలక్ష్మీలు బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, భజరంగ్‌దళ్ యూత్ మల్లేష్, సింగారం శ్రీనివాస్, వెంకటరమణ, బాలరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై సందేహాలుంటే తెలపాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** పోలింగ్ కేంద్రాలపై ఏమైనా సందేహాలుంటే తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పోలింగ్ కేంద్రాల లోకేషన్ల మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వారికి సంబంధించి సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరిగిందని పార్టీల వారికి వివరించారు. ప్రతిపాదించిన సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, లోకేషన్ల మార్పు వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా సందేహాలుంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్, సిపిఐ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తమ్‌రెడ్డికి ఘన నివాళి



పురుషోత్తమ్‌రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** హైటెక్‌లో జగిరిన నలమాద పురుషోత్తమ్‌రెడ్డి దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కెఎల్ఆర్ ప్రార్థించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌రావు, వెంకటేష్‌గౌడ్, ధన్‌రాజ్ గౌడ్, సహా పలువురు నేతలు నివాళులర్పించారు.

## జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

### ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన,వైద్య సేవలపై ఆరా

**తాండూరు టౌన్ అక్టోబరు10,ప్రభాతవార్త :** తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించారు. ఆస్పత్రిలో పలు రికార్డులను పరిశీలించారు. వైద్య సేవలపై ఆరా తీశారు గురువారం తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి సూరిండెంట్ డా.రవిశంకర్‌తో కలిసి ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించారు.ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్, ల్యాబ్,ఆపరేషన్ థీయేటర్‌తో పాటు పలు వార్డులను సందర్శించి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.స్వయంగా పేషంట్లతో మాట్లాడి వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్‌తో కలిసి పలు రికార్డులను పరిశీలించారు.ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవ లు, మౌలిక సదుపాయాలపై చర్చించారు.ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఆర్ఎంఓ డా.ఆనంద్ గోపాల్ రెడ్డి,వైద్యులు,సిబ్బంది,తదితరులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి

## రుణాలు సకాలంలో చెల్లించాలి

### డిసిసిబి జాయింట్ డైరెక్టర్ సూర్యచంద్రరావు



రైతులతో మాట్లాడుతున్న రికవరీ టీం అధికారులు

**పెద్దేముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రుణాలను సకాలంలో చెల్లించి, సంఘ అభివృద్ధికి సహకరించాలని డీసీసీబి జాయింట్ డైరెక్టర్ సూర్యచంద్రరావు అన్నారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 130 మంది రైతులకు రూ. 1 కోటి 24 లక్షలదీర్ఘకాలిక రుణాలను ఇచ్చారు. వారిలో సుమారు 60 మంది రైతులు మొండి బకాయిలు పడ్డారు. 60 మంది రైతుల వద్ద రూ. 80లక్షల 43 వేలు మొండి బకాయిలు పేరుకుపోయాయి, వాటిని రికవరీ చేసేందుకు సహకార సిబ్బంది మొదటి పేజ్‌లో 20 మంది రైతులకు నోటీసులు ఇచ్చారు.అయిన వారు నోటీసులకు జవాబు ఇవ్వకపోవడంతో గురువారం రికవరీ టీం రంగంలోకి దిగింది. దీర్ఘకాలిక రుణాలను తీసుకొని వాటిని చెల్లించడానికిమొండిగా వ్యవహరిస్తున్న రైతులకు డీసీసిబి జాయింట్ రిజిస్టార్ అధ్వర్యంలో రికవరి టీం సభ్యులు హియరింగ్ నిర్వహించారు. రైతులను సహకారసంఘానికి పిలిచి వారితో మాట్లాడారు. రుణాలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్షం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న బకాయిలు పూర్తిగాచెల్లిస్తే తిరిగి కొత్త రుణాలు అందజేయడానికి వీలుంటుందని అన్నారు. దీర్ఘకాలిక రుణాలు అందజేయడానికి తమ వద్ద నిధుల కొరతలేదని, పాత బకాయిలు చెల్లించిన వారు ఇప్పుడు తీసుకున్న రుణాల కంటే అధికంగా కూడా రుణం తీసుకోవచ్చని అన్నారు. సకాలంలో రుణాలను చెల్లించడంవల్ల వడ్డి తక్కువగా ఉంటుందని, తీసుకున్న రుణాలు యేడాది గడువు దాటితే వడ్డిరేటు పెరుగుతుందని, అది కూడా మీకు భారంగా మారుతుందనిఅన్నారు. తీసుకున్న రుణాలు చెల్లించడానికి మీకు ఇంకా ఎంత గడువు కావాలని అడిగారు. రుణాలను చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైనచర్యలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరుశాఖ బ్రాంచ్ మేనేజర్ మనోహర్ రావు, సీఈఓ రాజమౌళి, రికవరి మేనేజర్అక్షిత్, రికవరి ఆఫీసర్ రాములు లీగల్ ఆర్ఓ డిఎల్ఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు షాద్‌నగర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి రాక

- కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శశాంక, శంషాబాద్ డిసిపి రాజేష్



పర్యటన వివరాలను సమీక్షిస్తున్న కలెక్టర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 10) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రానికి శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారు. మండల కేంద్రంలో రూ.150 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను ముమ్మరంగా పర్యవేక్షిస్తున్నారు. కొందుర్గు మండల కేంద్రానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక గురువారం చేరుకొని స్థానిక అధికార యంత్రాంగంతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు శంషాబాద్ డీసీపీ రాజేష్, స్థానిక ఏసీపీ రంగస్వామి, ఆర్డీవో వెంకట మాధవరావు తదితర అధికారులతో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11 గంటలకు కొందుర్గు మండల కేంద్రానికి చేరుకుంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ప్రకటించాయి. ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

**విన్నపాలు వినవలే..**

షాద్‌నగర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో మండలంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పెండింగ్ పనులపై కీలక ప్రకటన చేయాలని స్థానిక రైతాంగం, ప్రతిపక్ష నేతలు తదితరులు కోరుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్షిణ తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టి తీరుతామని శపథం పూనారు. అయితే ప్రస్తుత డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సైతం ఎన్నికలకు ముందు కొందుర్గు ఉమ్మడి మండలంలో పాదయాత్ర చేశారు. దివంగత యుద్ధనౌక గద్దర్‌తో కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ స్థలాల్లో సమావేశం ఏర్పాటు చేసి గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, స్థానికంగా కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే కావడం చేత లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని ఈ పాలమూరు జిల్లా బిడ్డగా రేవంత్‌రెడ్డి లక్ష్మీదేవిపల్లిపై కీలక ప్రకటన చేయాలని రైతాంగం విన్నవిస్తోంది.



కొందుర్గులో సీఎం సభా వేదిక స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## భూములు క్రమబద్ధీకరణ దరఖాస్తులు పూర్తి చేయాలి

### పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** సరళికృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్)ద్వారా భూములు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో సరళికృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధివిధానాలు ఇందిర మహిళ శక్తి క్యాంటీన్‌లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. రెవిన్యూ,ఇరిగేషన్ ,టౌన్ ప్లానింగ్ శాఖల సమన్వయంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.గుర్తించిన మహిళా శక్తి క్యాంటీన్ గ్రౌండింగ్ పనుల వివరాలు తెలపాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ అడినిస్ట్రేషన్ అధికారి గౌతమ్ ఐఎఎస్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ...జిల్లాలోని మున్సిపల్,గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు.జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖల సమన్వయంతో పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో గుర్తించిన మహిళ శక్తి క్యాంటిన్ పరిగి,వికారాబాద్,తాండూరు ,కొడంగల్‌లలో క్యాంటిన్‌లు ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ నుండి వీడి యో కాన్ఫరెన్స్‌లో పిడి మోప్మా రవి కుమార్,మున్సిపల్ కమిషనర్‌లు టౌన్ ప్లానింగ్ అధికారులు,డిటిసిపిఓ ,తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ్‌లల్లా ఆలయంలో మొదటిసారి కూచిపూడి నృత్యప్రదర్శన

**రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త :**
రామజన్మభూమి అయోధ్య ఆధ్యాత్మికశోభను గుభాళింపజేస్తున్న రామ్‌లల్లా బాలరాముని ఆలయంలో తెలుగుజాతి శాస్త్రీయ నృత్యం కూచిపూడి సోలో ప్రదర్శన జరిగి చరిత్ర సృష్టించింది. శ్రీ రామ్‌లల్లా తీర్థక్షేత్ర ట్రస్ట్, అయోధ్య ఆహ్వానం మేరకు శారదా కళాక్షేత్ర గురువు డా. భావన శిష్యురాలు మొట్టమొదటిసారిగా అక్షర రామాయణం కూచిపూడి నృత్యరూపకం సోలో ప్రదర్శన గర్భగుడి ముందర కావించి ఆహుతుల, ట్రస్టు సభ్యుల ప్రశంసలందుకుంది. అనంతరం 25మంది సంస్థ విద్యార్థులు వివిధ అంశాలను ప్రదర్శించారు. దేశం మొత్తంమీద ఈ ఆలయంలో దక్షిణ భారత శాస్త్రీయ కూచిపూడి నృత్యప్రదర్శనకు హైదరాబాద్‌కు చెందిన తమ సంస్థకు, శిష్యులకు రావడం ఎంతో ఆనందంగా ఉందని గురువు భావన పేర్కొన్నారు.



రామాయణం కూచిపూడి నృత్యరూపకంలో ఓ దృశ్యం

## ఏకకాలంలో రెండు కొలువులు.. మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న జోగు నిర్మల

**నిజాంపేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మేనమామ జోగు రామచంద్రు ఆలోచనని అడుగుజాడల్ని అందిపుచ్చుకొని మేనమామ ఆదర్శమే ఆయుధంగా మల్చుకు ని ముందుకు సాగి రెండు కొలువులు సాధించడంతో విజ యం ఆమె సొంతమైంది. తన భర్త జోగు వెంకట్ తన తల్లి దండ్రుల కలలను నిజం చేసింది. ఎంచుకున్న లక్ష్యం కోసం ఎన్ని అవరోదాలు ఎదురైనా పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధించవచ్చునని నిరూపించింది జగద్గిరిగుట్టకు చెందిన జోగు నిర్మల. చిన్ననాటి నుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించా లని కలల కని అనేక ఇబ్బందులు ఎదుర్కొని తన కలసాకరం చేసుకుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తెలంగు లాంగ్వేజ్ పం డిట్‌గా ఎంపికైంది. ఒకటి నుండి ఐదో తరగతి వరకు జగద్గి రిగుట్ట రిక్షాపుల్లర్ కాలనీ ప్రైవట్ పాఠశాలలో చదివి గురు కులంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాసి మహేంద్రహిల్స్ సీట్ సంపాదించి ఆరు నుండి పదవ తరగతి వరకు మహేం ద్ర హిల్స్ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియట్ గౌలిదొడ్డి గురుకుల కళాశాలలో చదివి, డిగ్రీ బేగంపేట్ ప్రభుత్వ కళాశాలలో, పీజీ సూర్యాపేటలో, సాహితి కాలేజ్ తిరుమల గిరిలో బిఈడి పూర్తి చేసింది. అనేక ఆర్థిక ఒడిదొడుకులను అధిరోహించి భర్త జోగు వెంకట్ (జర్నలిస్ట్) సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. చేవెళ్ల షాబాద్‌లో గురుకుల టీచర్‌గా పనిచేస్తూ నేడు తెలుగు పండి ట్‌గా ఎంపికై బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందుకుంది. మేడ్చల్ జిల్లాలో తెలుగు పండిట్‌గా పోస్ట్ ఒకటే ఉండగా ఆ పోస్ట్ దక్కించుకున్న ఘనత నిర్మలకు దక్కింది.

## ఎదలకు పెన్నిధి సిఎం సహాయనిధి

**నిజాంపేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**
నిజాంపేట్‌లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్య వివేకానంద మంజూరు చేయించిన సీఎం సహాయనిధి చెక్కులను గురువారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తన చేతులమీదుగా లబ్ధిదారులు ప్రసాద్ యాదవ్, లక్ష్మీల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి కిరణ్, బాలాజీ నాయక్, 14వ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీను, ప్రవీణ్, చరణ్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క ,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,విమల అక్క ,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## ఆడిపాడిన మహిళలు, చిన్నారులు

**హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు గ్రేటర్ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్క చోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. తీరొక్కపువ్వులతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి "బతుకమ్మ బతుకమ్మ ఉయాల్లో "అంటూ మహిళలు ఆడిపాడారు. ఈనెల 2న ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలైన సంబురాలు ..సద్దుల బతుకమ్మతో ముగిశాయి. పూలనే పూజించే పండుగలో ఆడపడుచులు ..చిన్నాపెద్దతేడా లేకుండా పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వ అధికారికంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించింది. దీనిని మంత్రి సీతక్క ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. బతుకమ్మల శోభాయాత్ర అనంతరం క్రాకర్,లేజర్‌షో నిర్వహించారు. దీంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలన్నీబతుకమ్మ ఆటపాటలతో మారుమ్రోగాయి.



సద్దుల బతుకమ్మ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.



బతుకమ్మ వద్ద ప్రముఖ పారిశ్రామికవేత్త కుర్మయ్యగారి కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు



సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

## దుర్గాపూజలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### -అమ్మవారికి హారతి ఇచ్చిన గవర్నర్

**పంజగుట్ట, అక్టోబరు 10 ప్రభాతవార్త:**
బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో నిర్వహిస్తున్న శ్రీశ్రీ దుర్గాపూజా వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచ్చేశారు.ఆరు రోజుల ఈ ఉత్సవాలలో రెండోరోజు గవర్నర్ అమ్మవవారికి హారతి ఇచ్చారు.అనంతరం పుష్పాంజలి,దేవీభోగ్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా పూజ ప్రజలలో ఐక్యతాభావాన్ని కలుగజేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా బెంగాల్ కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంజిత్‌పాల్ మాట్లాడుతూ దుర్గామాత పూజచేయడం ప్రజలందరిపైనా ఆమె ఆశీర్వాదాలు ఉండాలని కోరుకోవడం ఈ వేడుకల ఉద్దేశ్యమన్నారు. అదే సందర్భంలో బెంగాలీ సంస్కృతీ సాంప్రదాయాలను తెలియజేయడం కూడా అన్నారు.1984లో హైదరాబాద్ వచ్చిన బెంగాలీలు ఈ ఉత్సవాలను ప్రారంబభించారని తెలిపారు.ఈ అసోసియేషన్ ఇపుడు పూజతో పాటుసేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు.సాంప్రదాయ బెంగాలీ వాతావణాన్ని తీసుకురావడానికి కోల్‌కతా నుంఇ శిల్పులు, కళాకారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. పండాల్‌ను కోల్‌కతా నుండి వచ్చిన శిల్పులు బెంగాల్ సాంప్రదాయ శైలిలో అలంకరించారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్‌పాన్, డాక్టర్ త్రిషీతా ముఖర్జీ పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసిని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారుల బృందం



జిహెచ్‌ఎంసిఅధికారులతో ఏపీ మున్సిపల్ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
జిహెచ్‌ఎంసి అమలు చేస్తున్న పతకాలపై అధ్యయనం చేయడానికి ఏపీనుంచి వచ్చిన మున్సిపల్ అధికారులు గురువారం జిహెచ్‌ఎంసి విధానాలు, అభివృద్ధి పథకాలను సమీక్షించారు. ముఖ్యంగా టాక్స్ ,ఫైనాన్స్ ,సిఆర్‌ఎంపి (కష్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్), సాలిండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో జిహెచ్‌ఎంసి తీసుకుంటున్న చర్యలను వారు వివరించారు. జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్ (టాక్స్),గీత రాధిక (ఫైనాన్స్), సిఆర్‌ఎంపి విభాగంలో సిఈ భాస్కర్‌రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్‌చంద్ర, సాలిడ్ వేస్ట్‌మేనేజ్మెంట్‌లో ఎస్‌ఈ కోటేశ్వర్‌రావు, ఛీఫ్ వాల్యూవేషన్ అఫీసర్ మహేష్‌కులకర్ణి , తదితరులు తమ విధానాలు, ప్రజల సమస్యలను పరిష్కరించే విధానాలను ఆంధ్ర అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారులు జిహెచ్‌ఎంసి అమలు చేస్తున్న పథకాలను ప్రశంసించారు. ఈ యాత్రలో గుంటూరు, ఏలూరు, నెల్లూరు విశాపట్నం వంటి ప్రాంతాల నుంచి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడితో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**ఉప్పల్, అక్టోబరు 10 ప్రభాతవార్త :**
ఇంటర్ విద్యను పూర్తి చేసి ఇంజనీరింగ్ సీటు కోసం ప్రయత్నిస్తున్న ఒక విద్యార్థి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ విజయపురి కాలనీకి చెందిన పిల్లి దేవరాజు కుమారుడు పిల్లి అరూప్ రాజ్ (18) ఇంటర్ విద్యను పూర్తి చేసి ఇంజనీరింగ్ సీటు కోసం ప్రయత్నిస్తున్నాడు. అయితే ఈనెల 9వ తేదిన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చి రాత్రి ఇంట్లో పడుకున్నాడు. అయితే ఉదయం లేచి చూసే సరికి అరూప్‌రాజ్ ఇంట్లో సీలింగ్ ప్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కళాశాలలో చేరే విషయంపై మృతుడు మానసిక వత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాని జ్యూయెలరీ షాపు మేనేజర్

### -లేఖ రాసి,ఫోన్‌లో రికార్డు చేసి పెట్టి మరీ వెళ్లిపోయిన వైనం

**బంజారాహిల్స్ అక్టోబరు 10,ప్రభాతవార్త**
బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ జ్యూయలరీషాపు లో మేనేజర్ గా పనిచేస్తున్న సుకేత్‌షా(29)అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన ఘటన బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లోని మిథిలానగర్ బుర్జు బంజారా అపార్ట్‌మెంట్‌లో నివసించే సుకేత్‌షా స్థానికంగా ఉన్న ఓ జ్యూయలరీ షాపులో మేనేజర్ గా పనిచేస్తున్నాడు.గత నెల 30వ తేదీన ఎప్పటి లాగానే తన విధులు ముగించుకుని రాత్రి ఇంటికి వచ్చాడు.ఈ నెల 1వతేదీన ఉదయం గం 6.20నిల ప్రాంతంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఫోన్‌ను ఇంట్లోనే వదిలిపెట్టి బయటకు వెళ్లిపోయాడు.సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో తన భర్త కనిపించడం లేదంటూ సుకేతుషా భార్య శృతిషా పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇంట్లో భర్త రాసిపెట్టిన లెటర్ దొరికిందని,అందులో గత ఐదు రోజుల నుంచి తీవ్రంగా మానసిక వత్తిడికి గురవుతున్నానని,వర్క్‌ప్లేస్ లో డబ్బుల కోసం ఒత్తిడి పెరుగుతుందని రాశాడు.ఇదే విషయాన్ని సుకేత్‌షా అతని ఫోన్‌లో కూడా వీడియో రికార్డు చేసి పెట్టాడని,శ్రీకృష్ణా జ్యూయలర్స్ యజమానిపై అనుమానం ఉందని,వారి వేధింపులు తట్టుకోలేకనే తన భర్త అదృశ్యమయ్యాడని ఫిర్యాదులో పేర్కొంది.బంజారాహిల్స్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని సుకేత్‌షా కోసం గాలిస్తున్నారు.

## పాతబస్తీ ఫలక్‌నుమాలో వ్యక్తి దారుణ హత్య

**చార్మినార్,అక్టోబరు 10 ప్రభాతవార్త :**
హైదరాబాద్ పాతబస్తీలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.పోలీసుల కధనం ప్రకారం....ఫలక్‌నుమాలోని ఫాతిమానగర్‌కు చెందిన మహ్మద్ సాజిద్‌కు (36) భార్య,ముగ్గురు ఆడ పిల్లలు కలరు.కాగా అదే ప్రాంతానికి చెందిన సిద్దిఖ్ బుధవారం రాత్రి సాజిద్ ఇంటికి వచ్చి గొడవకు దిగాడు.కోపంలో మహ్మద్ సాజిద్‌ను సిద్దిక్ కత్తితో పొడిచాడు.ఈ సరంఘనలో తీవ్ర గాయాల పాలైన సాజిద్ మృతి చెందాడు.ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు వెల్లడించారు.ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు అన్ని కోణాలు పుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో వైభవంగా దసరా మహోత్సవాలు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారు

**యాకుత్‌పుర,అక్టోబరు 10 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్స వాలు జరుగుతున్నాయి.అష్టమి సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారిని అందంగా అలంకరించారు.ప్రతీ రోజు వేలాది మంది భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండ మందిరం ట్రస్టీ శశికళ అన్ని ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మ వారి దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కు డ్రైవింగ్ లైసెన్స్

**నార్సింగి, అక్టోబరు10 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి ఎండి వి.సి.సజ్జనార్ గురువారం మణికొండలోని ఆర్టీఏ కార్యాలయంలో లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సును తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకొని, గురువారం ఆర్టీఏ కార్యాలయంకు వచ్చి ఎంవిఐ కిరణ్ కుమార్ చేతుల మీదుగా లర్నింగ్ లైసెన్సు అందుకున్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడు తూ వాహనాలు తోలే ప్రతీ ఒక్కరూ విధిగా లైసెన్సులు పొందాలని సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు తోలడం రోడ్డు రవాణా నిబంధనలకు విరుద్ధమని, చట్టరిత్య శిక్షార్హులం అవుతామని తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ బిడ్డలకు వాహనాలు ఇవ్వ కూడదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల ని, కార్లు తోలే వారు తప్పకుండా సీటు బెల్టులను ధరించాలని తెలి పారు. ప్రమాదాలు సంభవించిన చాలా సందర్భాలలో హెల్మెట్, సీటు బెల్టులు పెట్టుకున్న వారు ప్రాణాలతో బయట పడ్డారని వివరించారు. మన కోసం మనమే ఏర్పాటు చేసుకున్న నిబంధనలను మనమంతా స్వచ్ఛందంగా పాటిద్దామని ఆర్టీసి ఎండి వి.సి.సజ్జనార్ పిలుపునిచ్చారు.



మణికొండలోని ఆర్టీఏ కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్సును తీసుకుంటున్న తెలంగాణ ఆర్టీసి ఎండి వి.సి.సజ్జనార్.

# నగరం పై 92 పడగ...

**-రోజూ వేలాదిగా ఫేక్ కాల్స్..**
**-భయభ్రాంతులకు గురౌతున్న నగర వాసులు**
**-పోలీస్ ప్రొఫైల్ పిక్‌తో కాల్స్ వస్తుండడంతో వణుకుతున్న సామాన్య ప్రజలు**
**-చెక్ చేస్తే పాకిస్థాన్ నుండి కాల్స్ వస్తున్నాయని సమాచారం**

**పంజగుట్ట, అక్టోబరు 10 ప్రభాతవార్త:**
పాకిస్థాన్ నుండి సైబర్ నేరగాళ్ళు వాట్సప్ కాల్స్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు.ప్లస్92 తో ప్రారంభమయ్యే నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దు అంటున్నారు.పోలీసు యూనిఫాంలో ఉన్న ఫొటోలను డీపీగా పెట్టుకుని చీట్ చేస్తారని, నమ్మితే మోసపోతారని హెచ్చరిస్తున్నారు.గత నెల ఆగ్రాకు చెందిన ఓ మహిళకు ఇలాంటి కాల్ రావడంతో భయభ్రాంతులకు గురైన ఆ మహిళ గుండెపోటుతో మృతి చెందారు..నగరంలో రోజూ వేలాదిగా సెల్ ఫోన్‌లకు ప్లస్92 తో మొదలయ్యే ఫోన్ కాల్స్ వస్తుండడంతో నగర వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి ఫేక్ కాల్స్ మీద అవగాహన ఉన్నవారు లైట్ తీసుకుని ఆ నంబర్‌లను రిసీవ్ చేసుకోవడం లేదు. అయితే తెలియని వారు ముఖ్యంగా మహిళలు, యువతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గత వారం క్రితం నగరంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న పది మంది యువతులను ఒకేసారి ఇలాంటి కాల్స్ రావడంతో వారు మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడున్న వారు ఇలాంటి కాల్స్ రిసీవ్ చేసుకోవద్దని అవి పూర్తిగా ఫేక్ కాల్స్ అని చెప్పడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ప్రతిరోజూ నగరంలో వేలాదిగా ఇలాంటి కాల్స్ బాధితులు ఉంటున్నారు. నగర పోలీసులు ఈ విషయమై ప్రత్యేకంగా ప్రచారం చేసి ఇలాంటి తప్పుడు కాల్స్‌ను నమ్మవద్దని, అసలు కాల్సే రిసీవ్ చేసుకోవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నా.. కామన్ మ్యాన్ మాత్రం ఇవి తెలియక తమలో తామే కుమిలిపోతున్నారు. భారత టెలీ కమ్యూనికేషన్(డాట్) శాఖ కూడా ఇప్పటికే ఇలాంటి కాల్స్ నమ్మవద్దని, తరచుగా ఇలాంటి ఫేక్ కాల్స్ వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారిక ప్రకటన కూడా విడుదల చేయడం జరిగింది. ఫేక్ డీపీలు పెట్టుకుని మరికొందరు బెదిరింపులకు పాల్పడుతున్న ఉదంతాలు ఈ మధ్య నగరంలో అనేకరకాలుగా వినబడుతున్నాయి. మీ మీద కేసులున్నాయని చెప్పడంతో సహజంగానే ఎవరైనా భయపడతారు..నమ్మదగ్గ నేరం మీరు చేశారని అవతలి వ్యక్తి ఫోన్‌లో చెప్పిన వెంటనే కాల్ రిసీవ్ చేసుకున్న వ్యక్తి సగం ప్రాణాలు భయంతో కలిసిపోతాయని,భయం అనే బలహీనతను ఆసరాగా చేసుకుని ఇలాంటి మోసాలు జరుగుతూనే ఉన్నాయని సైబర్ క్రైమ్ అధికారి ఒకరు తెలిపారు.అమాయకులు, మహిళలు ఇలాంటి కాల్స్ వచ్చినపుడు భయంతో ఎవరికీ చెప్పుకోలేక ఎంతో కొంత ముట్టచెబుతుంటారని ఆయన వ్యాఖ్యానించారు.అదేవిధంగా కాల్స్‌తో పాటు వాట్సప్ లింక్‌లు కూడా ఏవి పడితే అవి ఓపెన్ చేస్తే మీరు ప్రమాదంలో ఇరుక్కుపోయినట్లేనని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు...
ఇలాంటి ఫేక్ కాల్స్‌పట్ల పోలీసులు ఇంకా మరింత చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొంత లోకజ్ఞానం తెలిసిన వారు ఈ విషయంలో జాగురూకతతో ఉంటున్నా.. కొంతమంది మాత్రం వీరి మాయమాటలకు భయపడుతూనే ఉన్నారు. పోలీసు యంత్రాంగం మరింతగా ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మాయలఫకీర్‌ల మాయ మాటలకు మోసపోకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## నాట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యాతలకు పురస్కారాలు

### -హాజరైన పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** నట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యతలకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుదిబండి వెంకటరెడ్డి, వి.వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై ఈ పురస్కారాలను అందించి గౌరవించారు. నాట్యగురువులు రేణుకా ప్రభాకర్(మంజీరా అకాడమి ఆఫ్ కూచిపూడి డ్యాన్స్), టివి.శిరీష (నృత్యాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్), క్రాంతి నారాయణ్ (క్రాంతి కూచిపూడి నాట్యాలయం), అర్చనాగుత్తి(అర్చనా నృత్యనికేతన్), శేషబట్టార్ రజిత ఆచార్య(లక్ష్మినారాయణ కూచిపూడి నృత్యాలయం)లకు అందించారు. రంగస్థల వ్యాఖ్యాలలో బివిపి.శ్రీలత, ఎం.రమణాచారి, కె.సుధామయి, బుర్రా మోహనకృష్ణ, నీరజ అనకాపల్లిలకు అందించారు. ప్రముఖ గాయకుడు త్రినాథరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకటరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ టికె.సుధీర్, ఎం.సుమలత, విశ్వైక తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూచిపూడి వైభవం పేరుతో నాట్యగురువులు నిర్వహించిన నృత్య కార్యక్రమం అందరిని అలరించింది.



పురస్కారాలు ప్రదానం చేసిన దృశ్యం



అన్న దాన కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కవిత,శేఖర్ గౌడ్, భక్తులు

## మాల్‌లో అన్నదాన కార్యక్రమం

**యాచారం అక్టోబరు10,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా గురువారం మాజీ సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ...దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఆయా గ్రామాలలో భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు చెప్పడుతున్నారని పేర్కొన్నారు.

## రతన్ టాటా కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

### ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



ఆదిభట్లలో రతన్ టాటాకు నివాళులర్పిస్తున్న మర్రి నిరంజన్ రెడ్డి,స్థానిక నాయకులు

**ఆదిభట్ల అక్టోబరు 10,ప్రభాతవార్త :** ప్రపంచం గర్వించదగ్గ ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త శ్రీ రతన్ టాటా మరణించిన వార్త తెలుసుకున్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి దుఃఖానికి గురయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2008 నుండి ఆదిభట్లలో ఏరోస్పేస్ టాటా కంపెనీలు ప్రారంభించి అభివృద్ధికి తొలి ప్రాధాన్యంగా నిలిచారు.అప్పటి నుండి ఆయనతో ఆదిభట్ల ప్రజలకు చేరువయ్యారని వారిపై గౌరవం అప్పటినుండి రెట్టింపు అయ్యిందని తెలిపారు.అలాగే ప్రపంచంలో గుండుసూది నుండి విమానం తయారీ వరకు అన్ని పారిశ్రామిక రంగాలలో తనవంతు ముద్ర ప్రపంచానికి చాటి చెప్పారు.అలాంటి గొప్ప వ్యాపారవేత్త మన ముందు లేదు అన్న వాస్తవాన్ని జీర్ణించుకోవడం కష్టతరమైందని అన్నారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆదిభట్ల ప్రజలకు చేసిన అభివృద్ధికి గుర్తుగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఆదిభట్లలో ఈ సంవత్సరంలోపు మేమే మా సొంత ఖర్చుతో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## యాచారంలో సైంటిస్టులు పర్యటన



నందివనపర్తిలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారులు

**యాచారం అక్టోబరు10,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పర్యటించి వరి పంట కూరగాయల పంటలను గురువారం పరిశీలించారు.యాచారం వ్యవసాయ శాఖ ఏవో రవినాథ్ ఆధ్వర్యంలో రైతు జోగిరెడ్డి పంట పొలంలో పర్యటించి వరి పంటలో వచ్చిన తెగులు,తాలుకు సంబంధించిన తదితరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నూతన వంగడ విత్తన ఉత్పాదకులు ప్రిన్సిపల్ ఎల్ కృష్ణ,చంద్రమోహన్ ,కిరణ్ బాబు,డాటా సెంటర్ కో ఆర్డినేటర్ రాంగోపాల్ శర్మ,సీనియర్ సైంటిస్ట్ లక్ష్మణ్, గిరిజాన దుర్గయ్య,ఏఈవోలు రమేష్,సంతోష్ కుమార్,రైతులు కొంగళ్ల జోగిరెడ్డి,వెంకట్ రెడ్డి,యాదయ్య గుప్త,రైతులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు బోనస్ అందజేత



మదర్ డైరీ సొసైటీ బోనస్ అందుకుంటున్న కుర్మిద్ద పాడి రైతులు

**యాచారం అక్టోబరు10,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పాడిరైతులకు దసర పండుగ సందర్భంగా బిల్లులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని సంస్థ అధికారులతో మాట్లాడి సంస్థ తరఫున గురువారం బోనస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటీలో కూడా డబ్బులు లేక ఇబ్బంది అవుతుందని సంస్థలో 2లక్షల 80వేల రూపాయలు ఉంటే అందులో నుండి రెండు లక్షల యాభైవేలు తెచ్చి పండగాపూట బిల్లులు రానందున బోనస్ రూపంలో కొంత సమయం చేశామన్నారు.దీనిపై సొసైటీ పాలకవర్గం సభ్యులతో కలిసి మాట్లాడి తిర్మానించిన తర్వాత తీర్మానం కాపీని సొసైటీ ఎండీగారి ఇ అందజేసినట్లు తెలిపారు.సొసైటీ లాభాల బాటలో నడుస్తున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు.రైతులకు సకాలంలో పాల బిల్లులు అందజేయపోవడం బాధాకరంగా ఉందన్నారు.కావున ఇప్పటికైనా సంబంధిత మేనేజ్ మెంట్ దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు.ఇందులో భాగంగానే గ్రామ సొసైటికి అత్యధికంగా పాల ఉత్పత్తి చేస్తున్న రైతు గొట్టే అంజయ్యకు రూ.18,750 చెక్కును అందజేశారు.మన సొసైటి రైతులను కాపాడుకుంటూ పోతుందని ,ఎటువంటి ఇబ్బంది వచ్చినా రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాలకవర్గం సభ్యులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

మహాగౌరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## ప్రత్యేక పూజలు.. అన్నదానం

**కడ్తాల్,అక్టోబరు 10 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల శీతలీకరణ కేంద్రం ఆవరణలో ప్రతిష్టించిన అమ్మవారికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. గురువారం డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహా గౌరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురిసాయని అమ్మవారి కృప భక్తులపై ఎల్లవేళలా ఉండాలని గంప వెంకటేష్ గుప్తా ఆకాంక్షించారు. ప్రస్తుత వరిధాన్యం కొనుగోళ్ల సీజన్‌లో అమ్మవారు రైతులకు నష్టం కలిగించకుండా చూడాలని వేడుకున్నారు. అనంతరం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ ఎనుమల్ల రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, వీరేంద్రగుప్తా పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ

## సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత

### ఎమ్మెల్సీ నాగర్‌కుట నవీన్‌కుమార్‌రెడ్డి

**కొత్తూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** సనాతన ధర్మన్ని కాపాడే బాధ్యత హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మెల్సీ నాగర్‌కుట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని పాత మున్సిపల్ భవనం వద్ద జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండలంలో గురువారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....మన హిందూ దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత ప్రతి హిందువుపై ఉందని సూచించారు.అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజందరిని ఆరోగ్యం, సరిసంపద సుఖసంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజల జీవనోపాధి మెరుగుపడాలని అమ్మవారిని మన సారా కోరుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, కౌన్సిలర్లు మాదారం నరసింహగౌడ్, సోమ్లానాయక్, మాజీ ఉపసర్పంచ్ టి.శ్రీనివాస్‌రెడ్డి, జె.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బండి కృష్ణ, గణేష్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, కుమ్మరి బిక్షపతి, రాఘవేందర్‌యాదవ్, రవినాయక్, శివచారి, సాగర్, యూత్ సభ్యులు తదితరులున్నారు.

## నిరుపేదలకు సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్



లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సామాన్య ప్రజలు. గురువారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని విజయలక్ష్మి వద్ద స్టేషన్ తిమ్మాపూర్‌కు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగొళ్ల హరినాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు౼.సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షులు గాలిగూడెం మహేందర్‌ల ఆధ్వర్యంలో లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... స్టేషన్ తిమ్మాపూర్‌కు చెందిన నజీరబేగం, బెస్త లక్ష్మమ్మలు గతంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీంతో వారు సీఎం సహాయనిధి పథకంలో దరఖాస్తు చేసుకోవడం వల్ల నజీర బేగంకు రూ.31వేలు, లక్ష్మమ్మకు రూ.30వేలు మంజూరయ్యాయని వివరించారు. దీంతో లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు గొప్ప వరమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాశం కృష్ణ, సురేష్, మహమ్మద్, ఘనీబాయ్, డాక్టర్ ప్రకాష్, తీగాపూర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

### ఇన్‌స్పెక్టర్ పరశురాంకు సన్మానం



సీఐ పరశురాంను సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.పరశురాంను పలువురు నాయకులు కలిశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సీఐ పరశురాంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా కాలనీల్లో శాంతి, భద్రతలు, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి పి.శశిధరణ్, కె.సత్యనారాయణ, దంతూరి గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న కిషన్‌రెడ్డి

**మాడ్గుల,అక్టోబరు 10,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలాట వరంగా మారిందని మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన సిర్సవాడ నారయణ,సిర్సవాడ స్వరుపలకు సియం సహాలక నిధి నుండి ముజూరైనా చెక్కులను గురువారం అయన పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ నిరుపేదలకు సియం సహాయక నిధి గ్రామీణ ప్రాంతాలలోని పేదవారికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యాక్రయంలో ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య,దండు శేకర్‌గౌడ్,సిర్సవాడ శ్రీనివాస్ ప్రజాపతి,సిర్సవాడ నారయణ తదితరులు పాల్గోన్నారు.

## మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్‌గా నర్సింలుయాదవ్

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త** మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బి.నర్సింలుయాదవ్ (కేశవరం మాజీ సర్పంచు) నియమితులయ్యారు. మేడ్చల్ ఎఎంసి నూతన చైర్మన్‌గా మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ మాజీ సర్పంచు, ఆ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ నియమితులయ్యారు. ఆ కమిటీకి చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఈ సందర్బంగ మూడుచింతలపల్లి మండలం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులతో నూతన చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పలువురు డైరక్టర్లు కలిసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగ కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఆ తరువాత మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిని, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిని,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ను, ఆ తరువాత ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పి.సునీతమహేందర్‌రెడ్డిలను నూతన చైర్మన్ బి.నర్సింలుయాదవ్,పలువురు డైరక్టర్లు కలిసి ఆశీస్సులను అందుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ ఎఎంసి చైర్మన్‌గా బి.నర్సింలుయాదవ్, వైస్‌చైర్మన్‌గా గుగులోత్ నాయక్, డైరక్టర్లుగా ఎర్రోళ్ల విజయ, యాస్కి నాగేశ్వర్‌గౌడ్, తుంకి బిక్షపతి, కె.మాదవరెడ్డి, ఇ.శ్వేత, డి.శివశంకర్, ఎ.పూర్ణచంద్ర, ఎన్.బాల్‌రెడ్డి, బి.వేణుగోపాల్, ఆర్.రాజు, పి.శ్రీనివాస్, జి.వినోద్‌లు నియమితులయ్యారు. అదే విధంగ చైర్మన్ పిఎసి దూలపల్లి, జిల్లా మార్కెటింగ్ అధికారి, మేడ్చల్ ఎడి, చైర్‌పర్సన్ గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలు మెంబర్స్‌గా కొనసాగనున్నారు.



మలిపెద్ది శంకర్, మలిపెద్ది శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

## కాశీ అన్నపూర్ణ సత్రం ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యుడికి సన్మానం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 10) :** కాసీ అన్నపూర్ణ సత్రం కమిటీ ఉపాధ్యక్షులుగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన మలిపెద్ది శంకర్, కార్యవర్గ సభ్యులుగా మలిపెద్ది శ్రీనివాసులు గుప్తలను బుధవారం ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవోపా, వాసవి క్లబ్, మహిళా సంఘం, వనిత క్లబ్‌తో పాటు షాద్‌నగర్‌కు పలువురు ప్రముఖులు మలిపెద్ది శంకర్, మలిపెద్ది శ్రీనివాసులు గుప్తలను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కమిటీలలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న కాశీ అన్నపూర్ణ సత్రం కార్యవర్గంలో షాద్‌నగర్ ప్రాంతం వారికి పదవులు రావడం గొప్పవిషయమని అన్నారు. ఇదంతా ఆర్యవైశ్యుల ఐక్యతతోనే తమకు ఈ పదవులు వరించినట్లు మలిపెద్ది శంకర్, మలిపెద్ది శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేశారు. దేవాలయాల సందర్శనకు వచ్చే ఆర్యవైశ్యులకు తగిన వసతి కల్పించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కల్వ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కల్వ మురళీ, దేవరశెట్టి సంగమేశ్వర్, కోశాధికారి నర్సిని వెంకటేష్, బండారి వజ్రలింగం, అవోపా జిల్లా అధ్యక్షులు తాటి రామచంద్రుడు, షాద్‌నగర్ అధ్యక్షులు ఎలుకుర్తి నాగరాజు, పట్టణ ప్రముఖులు పలబట్ల జగన్మోహన్‌రావు, యంసాని శ్రీనివాస్, పెద్ది రాంమోహన్, టి. స్వరాజ్ బాబు, గడ్డం నందకిశోర్, వాసవి క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షులు గుడిపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం.వి. సురేష్, కోశాధికారి కల్వ మాణిక్యం, ఆర్యవైశ్య సంఘం ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు ఎలుకుర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్



తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**బొంరాస్‌పేట్,అక్టోబరు10ప్రభాతవార్త** మండల అధికారులు సమన్వయంతో పనిచేస్తు రైతులు,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు.గురువారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని తహశీల్దార్,మండల పరిషత్ కార్యాలయాలను ఆయన అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించారు.ధరణీపై రైతుల నుంచి వచ్చిన ధరఖాస్తులను ఆయన పరిశీలించారు.తహశీల్దార్ కార్యాలయంలో భూ రికార్డుల పరిశీలిన,సర్వేకు సంభందించిన అంశాలు,పెండింగ్ భూ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సర్వేయర్‌కు సూచనలు చేశారు.కళ్యాణలక్ష్మీ పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.అలాగే కార్యాలయ సిబ్బంది హాజరు తదితర అంశాలను అడిగి తెలసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో విద్యుత్ సమస్యలు తీర్చాలి



ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో విద్యుత్ సమస్యలు తీర్చాలని శామీర్‌పేట విద్యుత్ ఎడిఇ వెంకటరమణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ వారు, స్థానిక నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని శామీర్‌పేట విద్యుత్ ఎడిఈ వెంకటరమణారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంను ఆయన సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగ ఆలయ కమిటీ వారు, స్థానిక నాయకులు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆలయంలో విద్యుత్ స్థంభాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు, దేవాలయ ప్రాంగణంలో సుమారు 10ఇంటర్‌పోల్స్‌తో పాటు ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్థంభాలు సైతం గాలి,వాన వచ్చినపుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని వారు ఎడిని కోరారు. ఈ దేవాలయంకు పలు ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని భక్తులు రాత్రి సమయంలోనూ నిద్రించేందుకు సరైన వెలుతురు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ స్థంభాలు, వైరింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ఆయన వెంట పలువురు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచు డి.వెంకటేశ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరిస్తున్న చైర్మన్ నిరంజన్ రెడ్డి

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆదిభట్ల అక్టోబరు10,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలలో మహిళలతో పాటు హాజరైన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి వారితో ఆటపాటలతో కోలాటాలు వేసి నృత్యాలు చేసి అందరిని ఆనందింప చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా మహిళలకు వాటార్ మెన్‌లకు తన సొంత నిధులతో నూతన వస్త్రాలను అందజేశారు. పూలను పూజించే సాంస్కృతి ప్రతి ఒక్కరికి ఆయుఆరోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామన్ల యాదగిరి మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ,కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్,కౌన్సిలర్లు గ్రామస్తులు,మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



మైతాబ్‌ఖాన్‌గూడలో నిమజ్జనానికి తరలిస్తున్న సద్దుల బతుకమ్మలు

**నవాబుపేట అక్టోబరు 10 ప్రభాతవార్త,** తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య పండగ సద్దుల బతకమ్మ పండగ ఈ పండగను మండలంలోని ఆడపడుచులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆట పాటలతో పూజించి నిమజ్జనం చేశారు. గ్రామాల్లోని వీధుల్లో ఇంళ్ళముందు పూలతో అలంకరించిన బతుకమ్మ లను ఏర్పాటు చేసి ఆడపడుచులు వయోబేదం లేకుండా ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ పూజించి బతుకమ్మలను ఒకచోటుకు చేర్చి పాటలు ఆలపిస్తు ఈరేగింపుగా వెళ్ళి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రముఖులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార దిగ్గజం రతన్ టాటాకు ఘన నివాళి



**కేశంపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త** 23 లక్షల కోట్ల రూపాయల విలువతో సుమారు 8 లక్షల మంది ఉద్యోగులకు మనదేశంలోనే అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యంగా టాటా కంపెనీ మొదలు పెట్టి అనేకమంది నిరుద్యోగులకు జీవితాన్నిచ్చిన మానవతావాది టాటా రతన్ లేకపోవడం బాధాకరమని కేశంపేట యువజన సంఘం సభ్యులు అన్నారు. అనంతరం టాటా రతన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఘనంగ సద్దుల బతుకమ్మ సంబరాలు



శామీర్‌పేట ఉమ్మడి మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగ బతుకమ్మ ఆటలో పాల్గొన్న మహిళల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగ జరుపుకున్నారు. గురువారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగ జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను చేసి ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి పూజలు చేసి బతుకమ్మ ఆటలు మహిళలు ఆడారు. ఆ తరువాత ఊరేగింపుగా బతుకమ్మలను చెరువు,కుంటల వద్దకు తీసుకవెళ్లి పూజలు చేసి బతుకమ్మ ఆటలు ఆడి గౌరమ్మలను ఇచ్చిపుచ్చుకుని బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి నీటిలోకి వదిలారు. పలు గ్రామాల్లో గత తొమ్మిది రోజుల నుంచి బతుకమ్మ సంబరాలను ఘనంగ జరుపుకుని గురువారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగ జరుపుకున్నారు. గ్రామాల్లోనూ శ్రీదుర్గామాత విగ్రహాలను మండపాల వద్ద ఏర్పాటు చేసి ఘనంగ పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

**మేడ్చల్, అక్టోబరు 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. రాయిలాపూర్, డబిల్‌పూర్, సోమారం, ఎల్లంపేట, శ్రీరంగవరం, బండమాదారం, నూతన్‌కల్, రావల్‌కోల్, పూడూర్, గౌడవెల్లి గ్రామాలతో పాటు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మహిళలు బతుకమ్మను ఆడి వేడుకగా ఈ పండుకగా సంబురంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఒక దగ్గరకు తెచ్చి ఆట ఆడిన అనంతరం గౌరీ పూజ నిర్వహించి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్,అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్ర కార్యాలయంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వివిధ గ్రామాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది లబ్దిదారులకు సుమారు రూ.50 లక్షల పైచిలుకు సిఎంఆర్ చెక్కులు మండల నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదలకు కూడా కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సీఎంఆర్‌ఎఫ్‌తో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడలేని విదంగా మన రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సామాజిక తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, జిల్లా నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, కిసాన్‌సెల్ అధ్యక్షులు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్‌నాయక్, జహంగీర్, జహంగీర్ బాబా, మల్లేష్‌గౌడ్, యాదయ్య, బిక్షపతి, నరెందర్, లక్ష్మణ్, వీరయ్య, క్యామ రాజేష్, శబ్బుద్దిన్, నరేష్, రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్‌బాబా, శ్రీకాంత్, మహేష్, సేవ్య, శ్రీను, పత్యా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు పాల్గొన్నారు.